प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई-400001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai-400001 फोन/Phone: 022- 22660502

**తేది** : 14-09-2023

## ది బేచరాజి నాగరిక సహకారి బ్యాంకు లిమిటెడ్,మెహ్సానా జిల్లా, గుజరాత్ పై - భారతీయ రిజర్వు బ్యాకు ఆర్థిక జరిమానా ( పెనాల్టీ ) విధింపు

భారతీయ రిజర్వు బ్యాంకు వారు, "డిపాజిట్ల ఖాతాల నిర్వహణ" విషయములో ప్రాధమిక పట్టణ సహకార బ్యాంకులు, ఇతర బ్యాంకులలో పెట్టే డిపాజిట్లపై జారీ చేసిన నిబంధనలను సక్రమముగా అమలుపరచనందులకు గాను, తమ 22-08-2023 తేది నాటి ఉత్తర్వు ద్వారా ది బేచరాజి నాగరిక సహకారి బ్యాంకు లిమిటెడ్, మెహ్సానా జిల్లా,గుజరాత్ పై రు.2.00 లక్షలు (అక్షరాల రెండు లక్షల రూపాయలు మాత్రమే) ఆర్థిక జరిమానా (పెనాల్టీ) విధించడము జరిగింది.

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)(ఐ) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వు బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది.

చట్ట బద్ధముగా పాటించవలసిన ఆదేశాలను పాటించకపోవడము అనే లోపము వలన ఈ చర్య తీసుకోవడము జరిగింది కాని, సదరు బ్యాంకు తమ ఖాతాదారులతో చేసుకున్న ఒప్పందాలు లేదా లావాదీవీల ప్రామాణికతకు సంబంధించినది కాదు.

## నేపథ్యము

ఈ బ్యాంకు యొక్క 31-03-2022 తేది నాటి ఆర్థిక పరిస్థితి ప్రామాణికముగా రిజర్వు బ్యాంకు వారు చట్ట బద్ధ తనిఖీ నిర్వహించారు .ఆ తనిఖీ నివేదికను,ముప్పు అంచనాల నివేదిక మరియు తత్సంబంధిత పత్రములను పరిశీలించిన మీదట, ఈ బ్యాంకుకు, ఇతర బ్యాంకుల కు మధ్య ఉండవలసిన విచక్షణా యుతంగా నిర్ణయించబడిన కౌంటర్ పార్టీ అత్యధిక ఆర్థిక పరిమితులను ఉల్లంఘించినదని నిర్ధారణకు రావడం జరిగింది

తదనుగుణంగా,పైన పొందుపరచిన అవకతవకలు జరిగినందులకు గాను, భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశాలు పాటించనందులకుగాను ఈ బ్యాంకుపై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వ వలసినదిగా బ్యాంకు కు నోటీసు ఇవ్వడమైనది.

ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్నమీదట, రిజర్వు బ్యాంకు వారు సూచించిన చట్టబద్ధమైన ఆదేశాల ఉల్లంఘన జరిగిందని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్థిక పరమైన జరిమానాను విధించడమైనది.

**యోగేష్ దయాళ్**
చీఫ్ జనరల్ మేనేజరు

**పత్రిక ప్రకటన విడుదల 2023-24/922**